TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 21 14-6-2025 శనివారం పేజీలు : 4 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, M Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కీలక చర్యలు..

### విద్యా శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



(సందేశం టైమ్స్)జూన్ 13: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంతో రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని చెప్పారు.హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు.

మిగతా 2లో...

## లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, సీఎం రేవంత్ సిద్ధమేనా ? : కేటీఆర్



(సందేశం టైమ్స్)జూన్ 13: ఫార్ములా-ఈ కేసులో దర్యాప్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలతో ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.''అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమంత్రి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రతిరోజూ పూటకో వేషం వేస్తున్నాడు.

మిగతా 2లో...

## జాతీయ స్థాయిలో మెరిసిన హెచ్‌సీయూ !

(సందేశం టైమ్స్)జూన్ 13: దేశవ్యాప్తంగా విద్యా సంస్థలకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం విడుదల చేసే 2025 ర్యాంకింగ్స్ విడుదలయ్యాయి. ఈ ర్యాంకింగ్‌లలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరోసారి తన ప్రతిభను నిరూపించుకుంది.విశ్వవిద్యాలయాల విభాగంలో



మిగతా 2లో...


## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!



హైదరాబాద్,(సందేశం టైమ్స్)జూన్ 13: రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మిగతా 2లో...

## మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గం:కేటీఆర్



మాదాపూర్, (సందేశం టైమ్స్)జూన్ 13: మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ యొుక్క సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు ముఖ్యమైనదని కేటీఆర్ అన్నారు.' ఒక మంచి ఆలోచనతో డాక్టర్ సురేంద్ర, శిరీష, విజయలక్ష్మి కలిసి మాదాపూర్‌లో ఈ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తు న్నాను. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమై నదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడు తోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది.

మిగతా 2లో...

## స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు



మిగతా 2లో...

ఖమ్మం:(సందేశం టైమ్స్)జూన్ 13: స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ(శుక్రవారం) రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

## మరోసారి సిట్ ముందుకు ప్రణీత్ రావు



హైదరాబాద్, (సందేశం టైమ్స్)జూన్ 13: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈరోజు (శుక్రవారం) ప్రణీత్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. హార్డ్ డిస్క్‌ల ధ్వంసం అంశాలపైనే ప్రధానంగా ప్రణీత్ రావును సిట్ విచారించనుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతోనే అంతా చేశామని గతంలో ప్రణీత్ రావు స్టేట్‌మెంట్ ఇచ్చిన నేపథ్యంలో నేటి విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసుకు సంబంధించి గతంలోనే ప్రణీత్ రావును సిట్ అధికారులు పలుమార్లు కస్టడీలోకి తీసుకుని విచారించారు.

మిగతా 2లో...

## కేసీఆర్‌ను విచారణకు ఎందుకు పిలవకూడదు..




మిగతా 2లో...

(సందేశం టైమ్స్)జూన్ 13: రాష్ట్ర ముఖ్యంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మాట ఇచ్చారని, పీసీసీ చీఫ్‌గా ఉన్నపుడే రేవంత్ రెడ్డి కాళేశ్వర ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయట పెట్టారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం అన్నారు.: బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, ఆయన కుమారుడు కేటీఆర్ పై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం కామెంట్స్ చేశారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్



(సందేశం టైమ్స్)జూన్ 13: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డితో మాట్లాడి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ తెలుసుకున్నారు.శస్త్ర చికిత్స అనంతరం తొందరగానే కోలుకుంటున్నట్లుగా కేటీఆర్‌తో పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో...

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కీలక చర్యలు..

## విద్యా శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గం:కేటీఆర్

ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల%ా% మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. దేశంలో అనేక మందిని బాధిస్తున్న షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ఒత్తిడి అనే విషయం చాలామందికి తెలియదని%ా% ఈ తరహా మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఇలాంటి క్లినిక్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది 360 డిగ్రీల మోడల్ సంరక్షణని చెప్పారు. టెక్ ఎనేబుల్డ్ మెంటల్ హెల్త్ కంపెనీ అయినా అవికతో కలిసి క్లినిక్ వర్చువల్ రియాలిటీ ఆధార్ చికిత్స, టెలి థెరఫీ, యాప్ ఆధారిత ఫాలో అప్ లు, నిపుణులచే రూపొందించబడిన కస్టమైజ్డ్ థెరఫీ ప్లాన్లను అందిస్తుందని పేర్కొన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

# కేసీఆర్‌ను విచారణకు ఎందుకు పిలవకూడదు..

శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణ జాతి పిత కాదని, కేసీఆర్‌ని విచారణకు ఎందుకు పిలవకూడదని ప్రశ్నించారు. నీతి మంతులు అయితే విచారణ ఎదుర్కోవాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో సారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఆయన ఇల్లు ముట్టడిస్తామని గజ్జల కాంతం అన్నారు.

అవినీతి జరిగిందని తెలిసే విచారణకు..

రాష్ట్ర ముఖ్యంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మాట ఇచ్చారని, పీసీసీ చీఫ్‌గా ఉన్నపుడే రేవంత్ రెడ్డి కాళేశ్వర ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయట పెట్టారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి భరించలేకనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. అధికారులు, చీఫ్ ఇంజనీర్లను విచారణ చేసిన తర్వాతే అవినీతి జరిగిందని కమిటీ నిర్ధారించి కేసీఆర్‌ను విచారణకు పిలిచిందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్ట్ మీ అబ్బా జాగీరా..

కాళేశ్వరం ప్రాజెక్ట్ మీ అబ్బా జాగీరా.. అని గజ్జల కాంతం ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్ట్ కాళేశ్వరమని.. ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అధికారులు చెబుతున్నారని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు నీతి పరుల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకొని కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి చేశారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ పక్కల 30 వేల ఎకరాల భూములు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత బినామీల పేర్లపై ఉన్నాయని గజ్జల కాంతం ఆరోపించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని చెప్పారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నాణ్యమైన సరుకులు అందించడమే ధ్యేయం.. జీసీసీ రాష్ట్ర చైర్మన్ తిరుపతి

జన్నారం, (సందేశం టైమ్స్) : జీసీసీ సంస్థ ద్వారా గిరిజన హాస్టళ్లకు నాణ్యమైన సరుకులను అందించడమే ధ్యేయమని జీసీసీ రాష్ట్ర చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలోని జీసీసీ కార్యాలయాన్ని, రేషన్ సరుకుల విక్రయ కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం చైర్మన్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. సంస్థ ద్వారా గిరిజనులకు పంట రుణాలతో పాటు, నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నామని ఆయన చెప్పారు. గిరిజన హాస్టళ్లకు సంస్థ ద్వారా నాణ్యమైన సరుకులను అందిస్తున్నామని, గిరిజనుల, గిరిజన విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా సంస్థ పనిచేస్తుందని, సంస్థ లోటుపాట్లను సరిచేసి ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. గిరిజన రైతులకు పంట రుణాలు కూడా భూములను బట్టి ఇస్తున్నామని ఆయన చెప్పారు. ఆయన వెంట ఉట్నూర్ జీసీసీ ఇన్చార్జి డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్, స్థానిక మేనేజర్ బాలాజీ, అకౌంటెంట్ లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ మర్రి పల్లి రాజ్ కుమార్, సేల్స్ మెన్ ప్రభాకర్, డీఇఓ అత్తే మల్లేష్, తదితరులున్నారు.

# లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, సీఎం రేవంత్ సిద్ధమేనా ? : కేటీఆర్

పనికిరాని డ్రామాలు చేస్తూ కుట్రలు పన్నుతున్నాడు. కానీ ఈ చిల్లర చేష్టలతో మమ్మల్ని అడ్డుకోలేరు. తెలంగాణ ప్రజల గొంతుకై మేము పోరాడుతూనే ఉంటాం," అని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాంకు ద్వారా పంపిన రూ. 44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ ఖాతాలోనే ఉన్నప్పటికీ, వాటిని వెనక్కి రప్పించలేని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపినట్టు విమర్శించారు. చట్టాలను గౌరవించే పౌరుడిగా వచ్చే సోమవారం (జూన్ 16న) ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరయ్యి, అన్నివిధాల సహకరిస్తానని స్పష్టం చేశారు. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కేసులో నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సీఎం రేవంత్ రెడ్డి కేసు ఇప్పటికీ ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. "ఇద్దరిపై ఏసీబీ కేసులున్న నేపథ్యంలో నిజమైన దోషుడు ఎవరో, నిర్దోషుడు ఎవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ ద్వారా లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా సీఎం రేవంత్?" అని సూటిగా ప్రశ్నించారు. ఓవైపు ఖజానా ఖాళీ అని నిస్సిగ్గుగా రాష్ట్ర అసమర్థతను ఒప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ఇప్పుడు దర్యాప్తుల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేయవద్దని, వెంటనే లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం కావాలని కేటీఆర్ సవాలు విసిరారు

# జాతీయ స్థాయిలో మెరిసిన హెచ్‌సీయూ !

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 5వ స్థానాన్ని దక్కించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్‌గా, దక్షిణాది రాష్ట్రాల్లో అత్యుత్తమ కేంద్ర విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. టాప్ 10 విశ్వవిద్యాలయాలు బెంగళూరు, , ఢిల్లీ, జామియా మిలియా ఇస్లామియా, ఢిల్లీ,, వారణాసి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కలకత్తా విశ్వవిద్యాలయం, అమృత విశ్వ విద్యాపీఠం,మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం,సావిత్రిబాయి ఫూలే పూణే విశ్వవిద్యాలయం,ఓవర్‌ఆల్ కేటగిరీలో టాప్ 10: బెంగళూరు, మద్రాస్, ఢిల్లీ

# మరోసారి సిట్ ముందుకు ప్రణీత్ రావు

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలుమార్లు ప్రణీత్‌రావును ప్రశ్నించిన సిట్.. తాజాగా ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో నేడు ప్రణీత్ రావు సిట్ బృందం ముందు విచారణకు హాజరయ్యారు. హార్డ్ డిస్కుల ధ్వంసంలోనూ, ఆధారాలు మాయం చేసిన అంశంలోనూ ప్రణీత్ రావు కీలకంగా వ్యవహరించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదల రోజు రాత్రి ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన పరికరాలను, హార్డ్ డిస్కులను ప్రణీత్ రావు ధ్వంసం చేశారు. ఎస్ఐబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓ ఆఫీస్‌లో హార్డ్ డిస్కులను మొత్తం ధ్వంసం చేసి మూసీలో పడేశారు. ఇదే విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా.. ప్రణీత్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే మూసీ నదిలో నుంచి కొన్ని హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. అయితే విచారణకు ప్రభాకర్ రావు సహకరించని పరిస్థితి. పోలీసులు వేసిన ప్రశ్నలకు సమాధానాలు దాట వేసే ప్రయత్నమే చేస్తూ వచ్చారు. కిందిస్థాయి అధికారులు ఎవరికీ కూడా తాను ఫోన్ ట్యాపింగ్ చేయమని ఆదేశాలు ఇవ్వలేదని చెబుతున్నారు. కానీ ప్రణీత్ రావు సహా ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్ట్ అయిన తిరుపతి రావు, భుజంగరావు, రాధాకిషన్ రావు వీరంతా కూడా గతంలో కన్ఫెషన్ స్టేట్‌మెంట్ ఇచ్చిన సమయంలో ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే పని చేశామని చెప్పుకొచ్చారు. అయితే వీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ప్రభాకర్ రావు వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రణీత్ రావును మరోసారి విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే అవకాశం ఉంది. రేపు ప్రభాకర్ రావును మరోసారి విచారణకు రావాల్సిందిగా ఇప్పటికే సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రణీత్ రావు, ప్రభాకర్ రావును ఇద్దరినీ కలిపి విచారించే అవకాశం ఉంది.

# తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

పల్లా రాజేశ్వర్ రెడ్డి వేగంగా కోలుకుని, త్వరలోనే తిరిగి ప్రజాక్షేత్రంలో యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. కాగా, రెండు రోజుల క్రితం ఎర్రవల్లి వ్యవసాయ క్షేతంలోని బాత్‌రూంలో జారిపడటంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎడమ కాలి తొడ ఎముక ఫ్రాక్చర్ అయిన సంగతి తెలిసిందే. ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

# ఇద్దరి ప్రాణం తీసిన విష వాయువు

## మరొకరి పరిస్థితి విషమం.. ఫార్మాసిటీలోని సాయిశ్రేయాస్ ఫార్మాస్యూటికల్స్‌లో ఘటన





పరవాడ,(సందేశం టైమ్స్): అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలోని సాయిశ్రేయాస్ ఫార్మాస్యూటికల్ ప్రైవేటు లిమిటెడ్‌లో విష వాయువు పీల్చడంతో ఇద్దరు ఉద్యోగులు మృతిచెందారు. మరొకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పరవాడ సీఐ ఆర్.మల్లికార్జునరావు కథనం మేరకు.. ఫార్మా కంపెనీలో హైదరాబాద్‌కు చెందిన పగిరి చంద్రశేఖర్ (32) సేఫ్టీ అసిస్టెంట్ మేనేజర్‌గా, అనకాపల్లి జిల్లా మునగపాకకు చెందిన శరగడం కుమార్ (25) సేఫ్టీ షిఫ్ట్ ఆఫీసర్‌గా, ఒడిశాకు చెందిన బైదు బన్సాల్ హెల్పర్‌గా పనిచేస్తున్నారు. అర్ధరాత్రి 1.20 గంటల సమయంలో చంద్రశేఖర్, కుమార్, బన్సాల్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో వ్యర్థ రసాయనాలు ఎంతవరకూ ఉన్నాయో చూసేందుకు వెళ్లి ట్యాంకుపై మూత తీశారు. ఈ క్రమంలో వ్యర్థ రసాయనాలను పీల్చడంతో చంద్రశేఖర్, కుమార్ అక్కడికక్కడే కుప్పకూలిపోగా, బన్సాల్ అస్వస్థతకు గురయ్యాడు. ముగ్గురినీ హుటాహుటిన షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చంద్రశేఖర్, కుమార్ మృతి చెందగా బన్సాల్‌కు ఐసీయూలో వైద్యసేవలందిస్తున్నారు. మృతుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యం రూ.55 లక్షల చొప్పున పరిహారం అందజేసింది.

# న్యాయం చేయాలని కోరితే చెయ్యెత్తుతారా

## వెటర్నరీ డైరెక్టర్ తీరుపై జేఏసీ ఆగ్రహం

అమరావతి,(సందేశం టైమ్స్): పశు సంవర్ధకశాఖ బదిలీల్లో తమకు అన్యాయం జరిగిందని చెప్పుకోవటానికి వచ్చిన వెటర్నరీ డాక్టర్‌పై ఆశాఖ డైరెక్టర్ చెయ్యెత్తి, దురుసుగా ప్రవర్తించడాన్ని ఏపీ వెటర్నరీ గెజిటెడ్ ఆఫీసర్ జేఏసీ, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించాయి. విశాఖకు చెందిన భార్యాభర్తలైన పశువైద్యులు.. ఐదేళ్లు పూర్తి కాకపోయినా తమను బదిలీ చేశారని, విజయవాడలోని డైరెక్టరేట్‌కు వచ్చి డైరెక్టర్ దామోదర్‌నాయుడును కలిశారని తెలిపింది. తన భార్య డాక్టర్ పద్మలీలకు అన్యాయం చేశారంటూ ఆమె భర్త డాక్టర్ సురేష్ డైరెక్టర్‌ను గట్టిగా నిలదీశారని, ఈ సందర్భంగా డైరెక్టర్ దామోదర్‌నాయుడు ఆయనపై చేయి చేసుకోబోయారని జేఏసీ ఆరోపించింది. అన్యాయం జరిగితే అడగటం తప్పన్నట్లు మాట్లాడి, ప్రభుత్వాన్ని అడుక్కోపో అంటూ దురుసుగా మాట్లాడారని మండిపడింది. డైరెక్టర్ తీరుపై ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తామని జేఏసీ చైర్మన్ కృష్ణారావు తెలిపారు.

# బడి రోజే ఆగిన ఊపిరి


## గుండెపోటుతో హెచ్‌ఎం హఠాన్మరణం



ఏలూరు,(సందేశం టైమ్స్): స్కూల్ పునఃప్రారంభం రోజున.. విధి నిర్వహణలో ఉండగానే.. గుండెపోటుతో ఓ హెచ్‌ఎం కుప్పకూలి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో.. ఏలూరు జిల్లా పెదవేగి మండలం కూచింపూడి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.వి.సురేశ్ కుమార్(47) తొలుత పాఠశాలలో స్టాఫ్ మీటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల సమయంలో హఠాత్తుగా కుప్పకూలి పోయారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను వెంటనే ఏలూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, అప్పటికే సురేశ్ కుమార్ మృతి చెందారు. హెచ్‌ఎం సురేశ్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. జిల్లా విద్యాశాఖ తరఫున ఉపాధ్యాయులకు నిర్వహించే వివిధ శిక్షణ కార్యక్రమాలకు సురేశ్ డీఆర్పీగా వ్యవహరిస్తుంటారు. ఆయన మృతికి డీఈవో వెంకట లక్ష్మమ్మ, డీవైఈవో రవీంద్ర భారతి, ఎంఈవో అరుణ్ కుమార్, హెచ్‌ఎంల సంఘం జిల్లా నాయకులు సంతాపం తెలియజేశారు.

# 48 గంటల్లో నైరుతిలో కదలిక

## ఉత్తరకోస్తా, సీమకు భారీ వర్ష సూచన
## 20వ తేదీ తరువాత అల్పపీడనం



విశాఖపట్నం, అమరావతి,(సందేశం టైమ్స్) పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నాటికి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా పరిసరాల్లో కొనసాగుతోంది. దీని నుంచి ఛత్తీస్‌గఢ్, విదర్భ, మరట్వాడ మీదుగా కర్ణాటక వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. ఈ ప్రభావంతో దక్షిణ భారతంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 48 గంటల్లో నైరుతి రుతుపవనాలు విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని పలు ప్రాంతాలకు విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఈ నెల 18, 19 తేదీల్లో వాయువ్య, దానికి ఆనుకుని మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరిస్తుందని, దాని ప్రభావంతో 20 తర్వాత అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి ప్రభావంతో రానున్న రెండు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శుక్రవారం మన్యం, అల్లూరి, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం రాత్రి 7 గంటల వరకు తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో 64 మిల్లీమీటర్లు, పల్నాడు జిల్లా మాచర్లలో 61.7, కాకాణిలో 55, చిత్తూరు జిల్లా రెడ్డిగుంటలో 54 మిల్లీమీటర్ల వాన పడింది.

# సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఆదుకుంటాం


## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



కాకినాడ, (సందేశం టైమ్స్): వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ వెల్లడించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడలో వీధి సుబ్రహణ్యం కుటుంబాన్ని టీడీపీ ఇన్‌చార్జి ఎన్.మనోజ్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరామర్శించారు. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు, అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సుబ్రహ్మణ్యం హత్య కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రీ ఇన్వెస్టిగేషన్ చేయడంతోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటుందని జవహర్ తెలిపారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక న్యాయ బృందాన్ని సిద్ధం చేసిందని చెప్పారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునే విషయంలో కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడంతోపాటు కుటుంబానికి న్యాయంగా రావాల్సిన అన్ని సదుపాయాలు అందేలా కమిషన్ కృషి చేస్తుందని జవహర్ తెలిపారు. అతని కుటుంబసభ్యులకు అందజేసిన నిరుపయోగమైన భూమి స్థానంలో జీవనోపాధి పొందేలా అనువైన స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. వీధి సుబ్రహ్మణ్యం కేసు విషయంలో మొదటి నుంచి ఆ కుటుంబానికి అండగా నిలిచిన సామాజిక కార్యకర్త పిట్టా వరప్రసాద్‌ను జవహర్ అభినందించారు.

# పోలవరానికి సీడబ్ల్యూసీ బృందం

## డయాఫ్రంవాల్, ప్రధాన డ్యాం పనుల పరిశీలన



అమరావతి,(సందేశం టైమ్స్): పోలవరం ప్రాజెక్టు పనులపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. డయాఫ్రంవాల్, ప్రధాన డ్యాం ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం పనుల నాణ్యాతా ప్రమాణాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు కేంద్ర జల సంఘం సభ్యుడు యోగేందర్ పైతాంకర్, చీఫ్ ఇంజనీర్ హెచ్‌ఎస సెంగర్ శుక్రవారం రాజమహేంద్రవరానికి రానున్నారు. ప్రాజెక్టు ప్రాంతంలో జరుగుతున్న పనులను వారు శనివారం సమీక్షిస్తారు. అదేరోజు రాత్రికి రాజమహేంద్రవరంలో బస చేసి అధికారులతో సమావేశమవుతారు. ఆదివారం తిరిగి ఢిల్లీకి పయనమవుతారు.

# మా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టరూ

## ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలకు కాలేయ వ్యాధి
## బాలిక మృతి, బాలుడి పరిస్థితి విషమం
## దాతల సాయం కోసం తల్లిదండ్రుల వేడుకోలు



ద్వారకాతిరుమల, (సందేశం టైమ్స్) : ఆడుతూ పాడుతూ కళ్లముందు తిరుగుతున్న బిడ్డలిద్దరికీ కాలేయ వ్యాధి సోకింది. పెద్దదైన పాప నాలుగు రోజుల క్రితం మృతి చెందింది...బాబు పరిస్థితి విషమంగా ఉంది. లక్షల్లో ఖర్చు.. చేతిలో సొమ్ములేదు. రెక్కాడతే గానీ డొక్కాడని ఆ కుటుంబం దిక్కుతోచని స్థితి ఇది. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం సాయంపాలెం గ్రామానికి చెందిన బుద్దాల హరిబాబు, రాజేశ్వరి దంపతులకు మౌనిక(6), నాలుగేళ్ల జస్వంత్ శ్రీరామసాయి సంతానం. పిల్లలిద్దరూ కొద్ది రోజుల క్రితం జ్వరం, వాంతులు, విరోచనాలతో ఒక్కసారిగా నీరసించిపోయారు. జంగారెడ్డిగూడెంలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ పాప మృతి చెందింది. బాబును రాజమహేంద్రవరంలోని ఆసుపత్రికి తరలించారు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించాలని, రూ.20 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. వెంటనే బాలుడ్ని హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.10 లక్షలు మంజూరు చేయిస్తూ, ఎల్‌వోసీ ఇప్పించి హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడారు. తల్లి రాజేశ్వరి తన లివర్‌ను ఇచ్చేందుకు సిద్ధపడటంతో తెల్లవారు జామున తల్లి లివర్‌లో భాగాన్ని తీసి సాయికి అమర్చారు. ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. అయితే బాలుడికి ఊపిరితిత్తుల్లో నీరు చేరిందని, చికిత్సకు చాలా ఖర్చు చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే ఒక బిడ్డను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు, మిగిలిన ఒక్కగానొక్క బిడ్డను ఎలా కాపాడుకోవాలోనంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. దాతలు ఆపన్నహస్తాన్ని అందించి తమ బిడ్డకు పునర్జన్మ నివ్వాలని వేడుకుంటున్నారు. దాతలు సాయం చేయాల్సిన బ్యాంకు ఖాతా నంబర్ 15671040000034733(పోతన ఆంజనేయులు), ఫోన్ పే : 7989772877(పోతన పూర్ణ అనంతలక్ష్మి).

# మోడల్ స్కూళ్లలో బదిలీలకు అనుమతి



అమరావతి,(సందేశం టైమ్స్) మోడల్ స్కూళ్లలో ప్రిన్సిపాళ్లు, పీజీటీలు, టీజీటీల బదిలీలకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుత పాఠశాలలో ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్నవారు తప్పనిసరిగా బదిలీ కావాలి. రెండేళ్లు దాటినవారు రిక్వెస్ట్ బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. రెండేళ్ల లోపు రిటైర్ కాబోయే వారికి బదిలీల నుంచి మినహాయింపు ఉంటుంది. బదిలీల ప్రక్రియ వెబ్ కౌన్సెలింగ్ ద్వారా జరుగుతుంది. సాధారణ టీచర్ల తరహాలోనే నాలుగు కేటగిరీల్లో పాయింట్లు కేటాయిస్తారు. ఏడాదికి అర పాయింట్ చొప్పున సర్వీస్ పాయింట్లు ఇస్తారు. బదిలీల ప్రక్రియ చేపట్టడంపై మోడల్ స్కూల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.శివశంకర్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

# జిల్లాకు మరో 13వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు

చిత్తూరు (సందేశం టైమ్స్) : జిల్లాకు మరో 13 వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు రానున్నాయి. తొలి దశలో జిల్లాకు 26,639 క్వింటాళ్ల విత్తనకాయలు కేటాయించారు. ఈనెల నాల్గవ తేదీన పంపిణీ ప్రారంభించగా, నాటికి 53,747 మంది రైతులకు 21,639 క్వింటాళ్ల విత్తనాలు అందజేశారు. తవణంపల్లె, వెదురుకుప్పం, తదితర మండలాల్లో విత్తనాల కోసం రెండ్రోజులుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో విత్తనాల కొరత అధికంగా ఉన్న క్రమంలో మరో 13వేల క్వింటాళ్ల అవసరం కానుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పరిశీలించిన ప్రభుత్వం అదనపు కోటాను పంపేందుకు ఆమోదం తెలిపింది. రెండో దఫా విత్తనాలు రాగానే కొరత ఉన్న మండలాల్లో పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ తెలిపారు.

# కూర్మ గ్రామంలో కలకలం



- కాలి బూడిదైన ఆధ్యాత్మిక మందిరం
- కాలిబూడిదైన ఆధ్యాత్మిక మందిరం
- దుండగుల పనేనంటున్న నిర్వాహకులు
- రూ.50లక్షల ఆస్తి నష్టమని అంచనా

హిరమండలం,(సందేశం టైమ్స్) : ఆధ్యాత్మిక గ్రామంలో కూర్మలో కలకలం రేగింది. దుండగులు ఓ మందిరానికి నిప్పంటించడంతో కాలిబూడిదైంది. ఆధ్యా త్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో అర్ధరాత్రి హఠాత్తుగా మంటలు చెలరేగాయి. భక్తులు ఆందోళనతో పరుగులు తీశారు. నిమిషాల వ్యవధిలో మందిరం కాలిపోయింది. రూ.50లక్షల మేర నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఘటనా స్థలంలో దుండగుల ఆనవాళ్లు సేకరించేందుకు పోలీసులు క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించారు. తహసీల్దారు హనుమంతురావు, ఎంపీడీవో రఘుపాత్రుని కాళీప్రసాద్, కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్, ఎస్‌ఐ ఎండీ యాసిన్ తదితులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. నిర్వాహకులు నుంచి వివరాలను తెలుసుకున్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలకు దుండగులు పాల్పడ్డారని నిర్వాహకులు ప్రభుదాస్ వివరించారు. అగ్నిప్రమాదంలో విలువైన పుస్తకాలు, సామగ్రి కాలిపోయాయని, తీవ్రమైన నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరావు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దుండగలను పట్టుకుని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు.

# పాఠశాల చెంతనే మద్యం దుకాణమా?

**మద్యం దుకాణం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు**
**తొలగించాలంటూ ఈదుపురం గ్రామస్థుల ఆందోళన**
**లేదంటే పాఠశాలకు పంపించబోమని స్పష్టం**



ఇచ్ఛాపురం, (సందేశం టైమ్స్): ఇచ్ఛాపురం మండలం ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు సమీపాన కంటైనర్‌లో మద్యం దుకాణం ఏర్పాటుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల కిందట కేసుపురంలో కంటైనర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. గ్రామస్థులు ఆందోళన చేపట్టి అడ్డుకోవడంతో దానిని తొలగించారు. తాజాగా ఈదుపురం పాఠశాల సమీపంలోని ఖాళీ స్థలంలో ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేశారు. పాఠశాల ప్రహరీకి సుమారు 150 మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని, లేదంటే తమ పిల్లలను పాఠశాలకు పంపించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం మద్యం దుకాణం వద్దకు చేరుకుని ఆందోళన చేశారు. మద్యం దుకాణం షట్టర్లు దించేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి చక్కదిద్దారు. మద్యం దుకాణాన్ని తొలగించేలా చర్యలు చేపడతామని భరోసా ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ నరసింహామూర్తి, సర్పంచ్ నర్తు ప్రసాద్, ఎంపీటీసీ వివేకానంద, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిపై నియోజకవర్గాల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలి

అనంతపురం (సందేశం టైమ్స్): జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో పారిశ్రామిక, వ్యవసాయ, నీటిపారుదల రంగం, ఉపాధి కల్పన, విద్య, వైద్యరంగం, మౌలిక సదుపాయాల కల్పనలో సాధించిన అభివృద్ధిపై నియోజకవర్గాల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ.. భారీ పెట్టుబడులు, లక్షలాది మందికి ఉపాధి కల్పనపై ప్రకటనలు తప్ప ఏడాది పాలనలో జిల్లాకు కొత్తగా వచ్చిన పరిశ్రమలు లేవన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీసి నక్కపల్లి ప్రాంతంలో ప్రయివేటు మిట్టల్ స్టీల్‌ను ప్రోత్సహించాలన్న కుట్ర తప్ప ప్రజలకు చేసే మేలు లేదని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలకు, కంపెనీలకు చౌకగా ప్రజల ఆస్తులను ధారదత్తంచేయడానికి పరిశ్రమలొస్తున్నాయే తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే ఏడాది కాలంలో ఏయే పరిశ్రమలకు ఎంత భూమి, ఏ ధరకు కేటాయించారు? ఎన్ని కోట్ల విలువైన రాయితీలు, పన్ను మినహాయింపులు పరిశ్రమలకు ఇచ్చారు? ప్రస్తుతం వాటి స్థితిని శ్వేతపత్రం ద్వారా ప్రజలకు వెల్లడిరచాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న జిఓ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. నక్కపల్లి, ఎన్ఎఒబి నిర్వాసితుల పరిహారం, పునరావాస సమస్య పరిష్కరించకుండా, వేంజర్లకు ప్యాకేజీ చెల్లించకుండా పరిశ్రమలకు భూములు కేటాయింపుపైనే ప్రభుత్వ దష్టంతా వుందన్నారు. తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సహకార సుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని తెలిపారు. గోవాడ సహకార సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి, క్రషింగ్ సామర్థ్యం పెంచే ప్రయత్నం చేయకుండా వచ్చే సీజన్ నాటికి క్రషింగ్ నిలిపివేసే కుట్రలో ప్రభుత్వం వుందని అన్నారు

# ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్

**హెూం మంత్రి సూచనపై సీపీ కసరత్తు**
**గ్రీన్ సిగ్నల్‌తో ఒక కూడలి దాటిన వాహనం తదుపరి కూడలికి వెళ్లేసరికి గ్రీన్ ఉండేలా సమకాలీన వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు**
**ట్రాఫిక్ కూడళ్ల వద్ద కష్టాలు తగ్గుముఖం పడతాయని ఆశాభావం**



విశాఖపట్నం (సందేశం టైమ్స్): నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్ (సమకాలీనం)పై పోలీసులు దృష్టిసారించారు. ఒక కూడలిలో గ్రీన్‌సిగ్నల్ దాటిన వాహనం తర్వాత కూడలి వద్దకు వెళ్లేసరికి గ్రీన్‌సిగ్నల్ ఉండేలా సమకాలీన సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత ఇటీవల పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైనప్పుడు ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు సిగ్నల్స్‌ను సింక్రనైజేషన్ చేయడంపై ఆలోచన చేయాలని సీపీ శంఖబ్రతబాగ్చికి సూచించారు. ఈ మేరకు సిగ్నల్స్ సింక్రనైజేషన్ సాధ్యాసాధ్యాలపై నిపుణులతో సంప్రతింపులు ప్రారంభించారు. నగరంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య జఠిలంగా తయారవుతోంది. వాహనాలు పెరగడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రధాన మార్గాల్లో ఒకచోట సిగ్నల్ పడితే వాహనాలు కిలోమీటర్లు బారులు తీరిపోతున్నాయి. ఒక్కోసారి కూడలి దాటేందుకు రెండుసార్లు సిగ్నల్స్ పడేంత వరకూ వేచిచూడాల్సిన పరిస్థితి ఉంటోంది. అంతసేపు వేచి ఉండలేక కొందరు సిగ్నల్ జంపింగ్‌లకు పాల్పడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను సింక్రనైజేషన్ చేయాలనే డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. అధికారులు దీనిపై పలుమార్లు ప్రకటనలు చేసినప్పటికీ ఆచరణలోకి రాలేదు. ఇటీవల రాష్ట్ర హెూంశాఖమంత్రి వంగలపూడి అనిత నగర పోలీసులు రూపొందించిన 'అస్త్రం' యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రాఫిక్ కష్టాల నుంచి వాహన చోదకులు తప్పించుకునేందుకు ఈ 'అస్త్రం' మొబైల్ యాప్ దోహదపడుతుందని సీపీ శంఖబ్రతబాగ్చి హెూంమంత్రికి వివరించారు. అనంతరం హెూంమంత్రి అనిత మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారిందన్నారు. ఒకచోట రెడ్ సిగ్నల్‌కు దొరికితే తర్వాత అన్ని కూడళ్ల వద్ద కూడా రెడ్‌సిగ్నల్ పడి ఉండడంతో ఆగాల్సిన పరిస్థితి ఉంటోందన్నారు. దీనివల్ల వాహన చోదకులు చాలా సమయం ప్రయాణం కోసమే కేటాయించాల్సిన పరిస్థితి తలెత్తుతోందన్నారు. దీనిని అధిగమించేందుకు నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను సింక్రనైజ్ చేయాలని, అలా చేయడం వల్ల ఒకచోట గ్రీన్‌సిగ్నల్ పడితే తర్వాత కూడలికి వెళ్లేసరికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఉంటుంది కాబట్టి, వాహన చోదకులకు సమయం ఆదా కావడంతోపాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీకి సూచించారు. రాష్ట్ర హెూం మంత్రి స్వయంగా ఆదేశించడంతో ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్‌పై సీపీ దృష్టిసారించారు. నగరంలో అన్ని కూడళ్ల వద్ద వాహనాల రద్దీని అధ్యయనం చేసి, ట్రాఫిక్ సింక్రనైజేషన్ సిస్టమ్ అమలు సాధ్యాసాధ్యాలపై ఒక ప్రైవేటు సంస్థకు చెందిన నిపుణులతో సీపీ చర్చించినట్టు తెలిసిందే. వారు ఇచ్చే నివేదిక ఆధారంగా ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్ చేయడానికి అవకాశం ఉన్నట్టయితే సీఎస్ఆర్ నిధులతో ప్రాజెక్టును పూర్తిచేసే అవకాశం ఉందని పోలీస్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# మూడు ప్యాకెట్లు.. ఆరు సీసాలు

- గోకవరంలో యథేచ్ఛగా సారా తయారీ
- కుటీర పరిశ్రమగా మారిన వైనం
- ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలకు..
- పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్
- బెల్లం రవాణాపై నియంత్రణే లేదు?
- కుటుంబాలు ఛిన్నాభిన్నం



గోకవరం,(సందేశం టైమ్స్): పల్లెల్లో సారా తయా రీ మూడు ప్యాకెట్లు, ఆరు సీసాలుగా సాగుతోంది. రోజు రోజుకూ ఊటలా పెరిగిపో తోంది. చాలా గ్రామాల్లో కుటీర పరిశ్రమగా మారింది. దీన్ని అరి కట్టాల్సిన పోలీసు, ఎక్సైజ్ అధికారు లు మిన్నకుండిపోతుండగా... పల్లెవాసులు మత్తులో జోగు తున్నారు. గోకవరం మండలంలో సారా తయారీ లేని గ్రామం ఉందంటే ఆశ్చర్యపోవాల్సిందే. ఇక్కడ నుంచే సారా ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో దొరికే మద్యం ధర కంటే తక్కువ ధరకు లభిస్తుండడంతో దానివైపే మం దుబాబులు మొగ్గుచూపుతున్నారు. పెళ్లైన వాళ్ల తోపాటు, యువకులు ఈ వ్యసనానికి బానిసల వుతున్నారు. దీంతో చాలా కుటుంబాలు కుదేల వుతున్నాయి. గంజాయిపై ఉక్కుపాదం మోపు తున్న ప్రభుత్వం సారా తయారీ, విక్రయాలకూ కళ్లెం వేయాలని పలువురు కోరు తున్నారు.వేల లీటర్ల తయారీ మండలంలోని గంగంపాలెం, మల్లవరం, తిరుమలాయపాలెం, వెదురుపాక, ఇటికాయిల పల్లి, కామరాజుపేట, రంపయర్రపాలెం తదితర గ్రామాల్లో నిత్యం వేల లీటర్ల సారా ఉత్పత్తి అవు తున్నట్టు సమాచారం. ఆయా గ్రామాల్లో మందు బాబులకు సరపడా మందు నిల్వ ఉంచుకొని మిగతా దాన్ని మండలంలోని పలు గ్రామాలతో పాటు గండేపల్లి, జగ్గంపేట, కోరుకొండ, రంప చోడవరం, గంగవరం మండలాలకు తరలిస్తు న్నట్టు తెలుస్తోంది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006